# 'ఇప్పటిసంగతి కాదు'

ఎం. ఎస్. ప్రకాశరావు

చోళరాజ్యంలో పెనుతుఫాను వీస్తోంది. ఆమాటకొస్తే ప్రక్కనున్న పాండ్యదేశంలోనూ, ఇంకా తదితర ప్రాంతాలలోనూ కుంభవృష్టి దంచేస్తోంది. అయితేనేం మగధరాజ్యపు రాజధానీ నగరమయిన పాటలీపుత్రంలో అలాంటి అవాంతరమేమీ లేదుకనుక, ఆ దేశాధీశ్వరుడు, భీమసేన మహారాజులుంగారు అంతఃపురోద్యానవనంలో పచార్లు చేస్తున్నారు. సూర్యాస్తమయ సమయం. ప్రకృతంతా చాలా అందంగా ఆనందంగావుంది. పైన వివిధవర్ణాలతో ఆకాశం, క్రిందా అదే విధంగా వివిధవర్ణాల పుష్పాలతో ఉద్యానవనం. ఇవన్నీ, నిజానికి సామాన్య మానవుడికి ఆనందాన్నిస్తాయి, కవికుమారులకి కవనం పుట్టిస్తాయి. ఇంకా ఇతరులని వారి వారి వ్యాపకాలనిబట్టి ఆయావిధాల వుత్తేజింప చేయగలిగే ప్రకృతి అది. కాని వీరు మహారాజులు కనుక యీ ప్రకృతి ఆయన్నంత ఆకర్షించలేదు. మహారాజుల శరీరాలు మాత్రమే అక్కడుంటాయి. మనస్సు ఎక్కడో తిరుగుతూవుంటుంది. అలా ఎక్కడో పచార్లు చేస్తున్న ఆయన మనస్సుని ఇక్కడికి లాక్కొచ్చాడు, అప్పుడే ప్రవేశించిన ఆ యువకుడు. మేలి సవర్ణచ్ఛాయను బోలు దేహమువాడు, సమున్నతవక్షుడు, పుండరీకదళనేత్రుడు, ఇత్యాది విశేషణాలతో కూడి, కాశీమజిలీ కథానాయకుడిలాంటివాడా యువకుడు. ఆయన్ని చూసి గొంతు సవరించుకుని ఏదో నసిగాడు.

"ఊఁ?" అని ప్రశ్నార్థకంగా వురిమేరు భీమసేనులు. ఆయనకి వురమడంతప్ప మామూలుగా మాట్లాడడం చేతకాదు.

"నన్ను పిలిపించారుట?"

"తప్పా?" అంటూ మధ్యలో అతన్నాపేశారు మహారాజులుగారు, ఈ సంగతేదో తేల్చుకుంటేనేకాని ముందుకి వెళ్ళడానికి వీలులేనట్లు. ఇందులో ఆశ్చర్యపడవలసిం దేమీ లేదు. ఈ తండ్రీకొడుకుల సంవాదం సాధారణంగా యీ ఫక్కీలోనే నడుస్తుంది.

"తప్పని ఎవరనగల్రు? కారణమేమా అని?"

"కారణం లేందే పిలిపిస్తారనుకున్నావా?"

"మరా కారణమేదో త్వరగా చెబితే సంతోషిస్తా."

"ఏమిటా తొందర?"

"క్రిందట గుర్రం సిద్ధంగా వుంది. ప్రతి దినం సాయంత్ర మీసమయానికి గుర్రపుస్వారీ చేయడం నా కలవాటన్న విషయం తమకు తెలియందికాదు" అన్నాడు అతి విసుగ్గా.

"ఢస్" అంటూ పగిలిన బెలూన్లా అక్కడున్న తిన్నెమీద చతికిలబడ్డారు భీమసేనులు. తన కే చింతా లేదు. వీడు - తన సుపుత్రుడయిన వీడు మాత్రం తెగ ఏడిపించేస్తున్నాడు. తా నెంత ముఖ్య విషయం వాడితో మాట్లాడాలనుకున్నారు? వాడికా గుర్రపుస్వారీ ఎక్కువయింది కాబోసు! కాని అసలు సంగతి వాడికి తెలియజేయలేదన్న సంగతాయన విస్మరించారు. తండ్రిగారితో సంభాషణంటే కులవర్ధనుడికి తలనొప్పి. బండినెప్పుడూ నిష్ఠురాలతో పక్కదాట పట్టిస్తారు కాని అసలు దారికి రారు.

"నే నెంతో ముఖ్యవిషయం నీతో మాట్లాడా లనుకుంటూంటే, దానికంటే యీ వెధవగుర్రపుస్వారీ ఎక్కువటోయ్?"

దీనిమీద యువరాజు, వ్యాపకా లనేవి మానవుడి కెంత ముఖ్యాలో, వాటిలో పేరన్నికగాంచిన పెద్ద లెంతమందున్నారో, వారి పేర్లతో, చరిత్రలతో ఋజువుచేసి, తన గుర్రపుస్వారీ వ్యాపకాన్నంత తేలికగా తోసేయడం తన కంత రుచించదన్నట్లు రాజావారికి తెలియజేశాడు. నలుడు, ధర్మరాజు, ఇత్యాది పురాణపురుషులందర్నీ లాక్కొచ్చేశాడు. వాటిమీద తిరిగి నో అరగంట వాదోపవాదాలు జరిగాయి. చివరికి యువకుడికి విసుగొచ్చి,

"అసలు సంగతేదో చెబుదురూ" అన్నాడు.

"ఏ సంగతీ చెప్పకపోతే ఎందుకు పిలిపిస్తానోయ్? నాకే కాబోసంత తీరుబడి. పిలిపించింది నీ పెళ్ళివిషయం—"

"ఏమిటీ నా పెళ్ళివిషయమా?" టట్. దీనికోసమా తన కాలాన్నంతా వ్యర్థం చేశారు? ఈపాటికి నగరం పొలిమేర దాటి వుండేవాడు.

"అవునోయ్, నీ పెళ్ళే. లేకపోతే నా దనుకున్నావా?" తిరిగి వాదోపవాదాలు నడిచాయి. బహుశః సృష్ట్యాది నుండీ ఇది వస్తూన్న విషయమే నేమో! తనమాట కొడుకెందుకు వినకూడదని తండ్రి, తనమీదంత అధికారం చేయడానికాయనకేమి హక్కున్నదని కొడుకనుకోడం, దాంతో ప్రతి చిన్న విషయాలకి వాదించుకోడం. అలా అని ఒకళ్ళ నొకళ్ళు ద్వేషించుకుంటారని అనుకోడానికి వీలులేదు. సాధారణంగా అటువంటివాళ్ళకే ప్రేమాభిమానాలు ఎక్కువుంటాయి.

"ఆ పిల్లని నీవు తప్పకుండా చేసుకోవాలి."

"నే చేసుగోను."

"ఏం?"

"ఏం లేదు. నా కిష్టంలేదు."

"ఇష్టంలేదూ? ఎందుచేత? ఆ పిల్లని చూశావా, ఏడిశావా?"

"అందుచేతనే. క్షమించండి." అంటూ కందగడ్డలా గయిపోయిన ముఖాన్ని తక్షణ వెనక్కి తిప్పేసి వెళ్ళిపోయాడు. పాపం, అతని గుర్రానికి ఎప్పుడూ తగలని దెబ్బ ఛెళ్ళున తగలడంతో వాయువేగంతో పరుగు తీసింది. కానయితే అతని కానాడు స్వారీ నిరాఘాటంగా చేసే అదృష్టం కలగలేదు. బలంగా కళ్ళెంలాగి ఆ గుర్రాన్ని సమయానికి ఆపకపోయివున్నట్లయితే, తనూ గుర్రమూకూడా తిన్నగా ద్వారాని కడ్డంగా నిలబడిన బండికేసి కొట్టుకునుండేవారు. రాజకుమారుడికి తగని కోపం వచ్చింది.

"ఏమిట్రా యీ బండీ గొడవానూ?"

"ఆ బండిలో ఆవిడెవరో బండితో లోపలికి వెడతానంటూంది. ప్రభువువారి ఆజ్ఞలేనిదే ఎలాపంపడం?"

ఇంతలో బండికి వున్న తెర తొలగించుకుని తొంగిచూచిందో తలకాయ. అదెవరిదయిందీ కులవర్ధనుడికి తెలియదు. కాని అంతఅందమయిన ముఖాన్ని తా నింతవరకూ చూడలేదనిపించింది. ఒక్క విషయం, తన తండ్రిగారు చెప్పిన అమ్మాయిని తను ఛస్తే చేసుగోడు. రాజ్యమో, గీజ్యమో .. ఈ ఆలోచనతో వుండిపోయి, ఆ తలకాయ తనతోటే ఏదో మాట్లాడుతోందన్న విషయం గమనించనేలేదు. ఈయన అవస్థని

కొద్దిగా కాని
చెవిలో ఊద

"—పిల్లలకి ... నేర్పడానికి, రాణిగారికి చెలికత్తె వుండటానికీ, ఎని మిది భాషలు వచ్చునన్నిక్కడికి వచ్చారు. తక్షశిలనుండి వచ్చాను" అంటోంది అమ్మాయి. ఈ విషయానే ప్రసంగ వశాత్తు తన తల్లి ఎవరితోనో అంటూంటే విన్నాడు. అంత చిన్న వయస్సులో అన్ని భాషలెలా నేర్చుకుందోనని ఆవిడ ఆశ్చర్యం కూడా కనబర్చింది. తన తండ్రిగారి మంద మరుపుకి వొళ్లు మండింది రాజకుమారుడికి. అక్కరకు రానివన్నీ గుర్తొస్తాయి, కాస్త ఈ విషయంలో ముందుగా ఆజ్ఞాపత్రమిస్తే ఎంత బాగుండేది. ఆ అమ్మాయికీ అవస్థ తప్పేదికదా. "బండి లోపలికి పోనీయండ"ని వాళ్లకి ఆజ్ఞాపించి, "మీరు లోపలకి వెళ్లండి. మా అమ్మగారు, బహుశః మీకోసం నిరీక్షిస్తూనేవుంటారనుకుంటా" నన్నాడు. తనింతవరకు రెప్పవాల్చక చూస్తోన్నది యువరాజునని తెలియగానే, ఆ తలకాయ చటుక్కున తెరలలోకి మాయమైపోయింది.

ఆతరువాత యువరాజుగుర్రం దౌడు తీయడం మానేసింది, యజమాని ఇంగితాన్ని గుర్తించినట్లు. కానయితే అతని మనస్సు వెనుకటి అన్ని స్పీడు రికార్డులని భేదించుకుని వెనక్కి దౌడుతీయడం ప్రారంభించింది. ఈ గుర్రాన్నాపడం రాజకుమారుడి తరం కాదు.

* * *

"మహారాణీ, ఆ వచ్చినమ్మాయి సంగతి సందర్భాలు కనుక్కున్నావా?"

"అదేం మహారాజా! అలా అడుగుతున్నారు? ఆ అమ్మాయికేం, చాలా బుద్ధిమంతురాలు సంస్కృతాంధ్ర, వంగ, పార్సీ, ఇత్యాది ఎనిమిది భాషలలో ప్రావీణ్యముంది. అక్కడ ఆమె సంరక్షకుడు గొప్ప పండితుడట. అయనే నేర్పారుట. చాలా గ్రంథాలు చదివింది పిల్లలంటే చాలా శ్రద్ధ చూపిస్తుంది."

"అబ్బబ్బ. భగవంతుడా! నాకో తిక్కశంకరయ్య కొడుకుని, వట్టి అమాయకపు భార్యని ప్రసాదించావేమయ్యా? చూడు మహారాణీ, ఆ అమ్మాయి ముఖం ఎక్కడో చూసినట్లుంది. ఆమె తక్షశిలనుండికదూ వచ్చిందన్నావు?"

"అవును. ఏమిటందులో ప్రత్యేకత?"

"ఆ గోడమీదున్న చిత్రపటాన్ని చూశావా? ఈ అమ్మాయిలో ఆ పోలికలు కనబడుతున్నాయి." అంటూ అక్కడనుండి తప్పుకున్నారు భీమసేనులుంగారు. ఆ తరువాత మహారాణీవారు, అక్కడ గోడమీద వ్రేలాడుతూన్న వెనుకటి మహారాజుగారి

చిలబడిపోయారు చాలా నిర్ఘాంత పోయారు. చివరికి ఒక పెద్దనిట్టూర్పు వీస్తూ 'అంత అదృష్టం కూడానా' అనుకుంటూ వెళ్ళారు.

* * *

చిత్రపటం సంగతి వచ్చింది కనుక, చరిత్ర కొంచం చెప్పాల్సివుంటుంది. పద్దెనిమిది సంవత్సరాలకి క్రితపుమాట. భీమసేనుడు మగధరాజ్యానికి మహామంత్రిగా వుండేవారు. సామ్రాజ్యానికి మహామంత్రిని సంరక్షకుడుగా నియమించి, మహారాజు వారు (అంటే ప్రస్తుతం చిత్రపటంలో వున్నవారు) అప్పటికి సంవత్సరపు వయస్సు కుమార్తెను, భార్యను తీసికుని తీర్థయాత్రకి వెళ్ళారు! ఎక్కడో మార్గంలో మహారాజు హత్యచేయబడ్డారు. రాణీ, రాకుమార్తెల సంగతిమాత్రం ఎవరికీ తెలియలేదు. ఆ విషయంలో భీమసేనుడి చేయుందని తెలిసిన వాళ్ళు చాలా కొద్దిమంది. ప్రస్తుతపు మహారాణికి తెలియదా విషయం. అప్పటినుండి సంరక్షకుడి పేరుతో ఆ మహారాజ్యాన్ననుభవిస్తున్నారు భీమసేనులు. చాలామంది ఈయన సంరక్షకుడన్నమాట అప్పుడే మరచిపోయి, ఈయన్నే మహారాజులా చూస్తున్నారు. కాని ఇప్పటికీ రాజకుమార్తె కోసం అన్వేషణ జరుగుతూనేవుంది. ఆమె రాగానే ఈ రాజ్యభారాన్ని ఆమెకో, ఆమె భర్తకో వప్పగించేసి భీమసేనులుంగారు విశ్రాంతి తీసికుంటారు. రాజకుటుంబంమీది భక్తిచేత పాపం భీమసేనులుంగారు, నిజానికి రాజ్యమంతా తమక్రిందున్నప్పటికీ రాజాంతఃపురంలోకి మారకుండా, ఇంకా తమ వెనుకటి భవనంలోనే వుంటున్నారు. ఇది ప్రజలకి తెలిసిన విషయం. ప్రజలకి తెలియనివిషయమేమంటే, తమ రాణీగారు తక్షశిలలో బందిఖానాలో యీ పద్దెనిమిదేండ్లనుండి మ్రగ్గిపోతున్నారనీ, రాకుమార్తెకూడా అక్కడే ఒక పేద బ్రాహ్మణుడింట్లో తను రాకుమార్తెనన్న విషయం తెలియకుండా పెరుగుతోందనీ ఆమె జన్మరహస్యం ఆమెకి, ఆ పేద పారుడుకికూడా తెలియదు.

కాని భీమసేనులకు రోజులెప్పుడూ నిశ్చింతతో జరగలేదు. ఆయనలో ఏమూలో అంతవరకూ గాఢ సుషుప్తిలో వున్న అంతరాత్మ మేలుకోడం మొదలుపెట్టింది. అది మేలుకోకుండానే వుండాలి కాని మేలుకుంటే ఇంక దాన్నాపడం మెవరితరం కాదు. అదప్పటినుండి ఆయన చేసిన పాడు పనికాయన్ని రంపపుకోతకోయడం మొదలెట్టింది. మెత్తటి హంసతూలికా తల్పంమీద తాము నిద్రించినప్పుడు కటికనేల

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము విచ్చుటలో సాటిలేనిది విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము విచ్చును రు. 2-8-0.
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారు రోడు. మద్రాసు-1.
బెజవాడ-శ్రీవివాన మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్
ఇతర కేంద్రాలకో ఏజెంట్లుకావాలి

బహిష్టు ఆగినదా?

ఎంతకాలంనుంచి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు సైనను దేవీపిల్సు తిరిగి అపాయంలేకుండ సక్రమపరచును. ఇండియా గవర్నమెంటు (పి డి ఎల్/688) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరి క్రింద రిజిస్టరుచేయబడినది ఇది గ్యారంటి ఔషధము అనేక యోగ్యతాపత్రములు కలవు. నకలి మందులు వాడి మోసపోవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0 నెలలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం.

సంతాన నిగ్రహం
స్పెక్‌పిల్సు రిజిస్టర్డు నెం. 266, గ్యారంటీ ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగింపదు. ఇతర నకలి మందులు వాడి మోసపోవద్దు. అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి. పి. పి. వేరు.
SEENU & Co., P. B. No. 1638 ( J ) Madras-1.
బ్రాంచీలు : సింగపూరు, కౌలాలంపూర్. ఏజంట్సు : పినాంగ్, రంగూను.
ప్రాతినిధ్యంలేని తావులలో ఏజంట్లు కావలెను.

# ఇప్పటిసంగతి కాదు

మీద కడుపాకలితో, కష్టపడే మహారాణి దైన్యరూపం కళ్ళకికట్టినట్లుండి పోయేది. అల్లారుముద్దుగా, అతి సుకుమారంగా పెరుగవలసిన రాజకుమార్తె నానా కష్టాలు పడుతూ దరిద్రబ్రాహ్మణుడింట్లో పెరుగుతూండడం ఆయన కొక దుస్స్వప్నమై పోయింది. ఇది రాను రాను విషమించి పోయింది. తక్షశిలలోని తన మనిషినుండి లేఖ వచ్చిననాడది మరీ విపరీతంగా వుండేది. దాంతో అక్కడి మనిషికి తనకే లేఖా వ్రాయవద్దని ఖండితంగా ఆజ్ఞాపించారు. కాని ఆయన అంతరాత్మ ఆయన్ని వదలలేదు. దాంతో చాలారోజులు రాత్రులందు నిద్దుర లేకుండా పోయింది. ఈ అంతరాత్మ అనేది కొమవరపు జీడిలా, నల్లేరు బంకలా పట్టుకుని వదలదు. దాన్ని విడిపించుకునే శక్తి మానవుడికి లేదు; ఒక్క జంతువులకే వుంది!

ఈ బాధ ఆయన చాలా పడ్డాడు. ఒక్కొక్కప్పుడు రాజకుమార్తెను పిలిపించి ఆ రాజ్యం కాస్త ఆమె కిచ్చేద్దామనుకునే వారు. కాని తిరిగి ఆశ ఒక మూలనుండి "నేనూ వున్నాన"నేది. ఆశ, అంతరాత్మల మధ్య యుద్ధంతో రోజులు జరిగిపోయాయి, సంవత్సరాలు జరిగిపోయాయి. వాటిలో ఓటమి దేనికీ కలగలేదు. ఇటువంటి సమయంలోనే ఆయనకా రెండింటికి మధ్య సంధి పొసగించేస్తే తన బాధ తీరిపోతుందనుకున్నారు. ఈ సంధిమార్గమాయన సుపుత్రుడే చూపించాడు. వాడు మంచి అందగాడుగా తయారయ్యేసరికి, అంతవరకూ భిన్నమార్గాలు పట్టేసిన ఆయన ప్లానులన్నీ ఒక దారి కొచ్చాయి. ఆ అమ్మాయిని తీసిగునివచ్చి, వీడికిచ్చి పెళ్లి చేసేస్తే, తరువాత ఆమె జన్మరహస్యం బహిరంగం చేసేసినా, రాజ్యం తమ చేతుల్లోంచి పోదు. ఈ ప్లానులన్నీ బాగానే వున్నాయి కాని ఒక్క అవాంతరమే వచ్చిపడింది. కులవర్ధనుడేమో వట్టి దౌర్భాగ్యుడు. తను చెప్పిన అమ్మాయిని ససేమిరా చేసుకోనంటున్నాడు. ఇంతలో ఈ అమ్మాయి ఎవరు? ఆమెయే ఈమెయా? ఈ అమ్మాయి వచ్చిన తరువాత తిరిగి తనకి మనోబాధ ఎక్కువయింది అందుకనే ఆ అమ్మాయి ఎప్పుడు తన కంటబడినా మ్రింగేసేలా చూస్తూవుంటారు.

ఇంతలో తక్షశిలకి పంపిన వార్తాహరుడొచ్చాడు. రాణిగారు సంవత్సరం క్రితమే మరణించింది. రాకుమార్తె మాత్రం, తన సంరక్షకుడైన పేదబ్రాహ్మణుడి మరణంతో పొట్టపోషించుకోడాని కెక్కడికో వెళ్లిపోయింది. దాంతో ఆయన కడుపులో రంపపుకోత ఎక్కువైపోయింది. ఆ అమ్మాయిపై కోపం ఇంకా ఎక్కువైపోయింది. ఆ అమ్మాయి లేకపోతే తనకే బాధా ఉండేది కాదు. ఆమె సంగతేదో పూర్తిగా కనుక్కోవాలి. 'మహారాణీ' అంటూ లోపలకి పరిగెత్తారు. ఏదో పనిమీద అలా వచ్చిన ఆ అమ్మాయి ఈయన వురుములకి ఖంగారుపడి లోపలకి పరిగెత్తింది.

ఆ అమ్మాయికి మొదటినుండీ ఆయనంటే భయం, అసహ్యం కలిగాయి. తనేదో అపరాధం చేసినదానిలా ఎప్పుడూ తనకేసి గుర్రుమనే చూస్తాడు. రాణిగారు మంచిదే కాని వట్టి అమాయకురాలు. "నువ్వెవరివి?" అంటూ అర్థంలేకుండా అప్పుడప్పుడు ప్రశ్నిస్తుంది. తనకేసి, ఆ గోడని వ్రేలాడే పటంకేసి వెర్రిచూపులు చూస్తుంది. అలాంటిదే చిన్నపట మొకటి తనదగ్గర వుండాలి. మరి అది తనదగ్గిర కెలా వచ్చిందో? ఇక్కడంతా తమాషావాళ్లే. ఆ యువరాజు మళ్లా కనబడితే బాగుండును. ఆయనొక్కడే వీళ్లందరిలో మంచివాడిలా వున్నారు. అంతఅందమయిన వ్యక్తి ఇంకెవరైనా వుంటారా అనిపించిందామెకి. అలా ఆ యువరాజుని గురించి చాలాసేపు ఆలోచించిందా అమ్మాయి. చివరికి తన ఆలోచనలకి తనకే సిగ్గొచ్చింది. ఆయనే మహారాజు కాబోతున్నాడాయె. తనేమో, జీవితం గడవడానికి నౌఖరీకొచ్చిందాయె. తానాయన కెందుకు గుర్తుంటుంది?

కాని ఆ అమ్మాయి విషయంలో చాలా పొరబడింది. ఎందుచేతనంటే రాజకుమారుడి కామ్మాయిని గురించితప్ప వేరే ఆలోచనలు కలగటంలేదు. చివరికి ప్రియమైన గుర్రాన్ని కూడా మరచిపోయాడు. తండ్రిగారితో యీ ప్రస్తావన తేవడ మెలాగ? రాజ్యమో, గీజ్యమోనని ఎప్పుడో అనుకున్నాడు. కానయితే యీ మాట తండ్రిగారికి చెప్పడ మెలాగో తెలియలేదు. రెండు, మూడుసార్లు వెళ్ళాడు రాజుగారిదగ్గిరకి. కానయితే ఏదో గొణిగేసి చక్కా వచ్చాడు. తనదగ్గర తుపాకిలాగ టపటపలాడేసే వాడుకు ఇలా నిశ్శబ్దతుపాకిలా తుస్సుమనడం ఆయనకే, ఆశ్చర్యం కలిగించింది. ఇప్పుడు రాజకుమారుడు తిరిగి స్థిరనిశ్చయుడై రాజుగారిదగ్గరికి వెళ్ళాడు.

* * *

రాజుగారూ, రాణిగారూ ఆ అమ్మాయిని పిల్చారు.

"ఏయ్ అమ్మాయి, నీవు తక్షశిలలోని హరిశాస్త్రియింట్లోంచే వచ్చావా?" అని ఆ అమ్మాయిమీద మొరిగాడు మహారాజు. అదేదో మహాపరాధమైపోయినట్లు, ఖంగారుపడిపోయి ఆ అమ్మాయి 'చి...చి...చిత్తం' అంది. ఆ సమయానికే రాజకుమారుడు రాజుగారిని వెతుక్కుంటూ అక్కడికి వచ్చాడు.

"ఆ అమ్మాయి హరిశాస్త్రి ఇంటినుండి వస్తేనేం, గిరిశాస్త్రి ఇంటినుండి వస్తేనేం? ఆ అమ్మాయిని నేను పెళ్ళాడబోతున్నాను." అని గబగబా అనేసి, చటుక్కున అప్పుడే గుర్తుకి వచ్చినట్లు "రాజ్యమో, గీజ్యమో" అని నెమ్మదిగా అనేశాడు.

"ఊఁఫ్" అంటూ రెండుచేతుల వ్రేళ్లు గబగబా నోట్లోకి కుక్కేసుకుంది అమ్మాయి. అంతకంటె ఆ సమయంలో ఏమిచేయాలో ఆమెకి తెలియలేదు. కాని ఒక్కటిమాత్రమామె స్థిరంచేసుకుంది. సింహంలాంటి ఆ రాజుగారి కళ్లల్లోకి కళ్లుపెట్టి, రాజ్యమో, గీజ్యమో అనగలిగినవాడు; చాలా ధైర్యస్తుడే. ఆ నిమిషంలోనే తన జీవితాన్ని అతని కంకితం చేసేసిందా అమ్మాయి.

"ఏహ్?" అన్నారు రాజుగారు.

"అవును, మీరు చెప్పిన ఆఅమ్మాయిని నేను చస్తే చేసుకోను."

"అదసంభవం."

"ఎందుచేత?" ఇలా తిరిగి వాగ్వాదం పెరిగి పోయింది.

చివరికి రాజుగారు అదెందుకు అసంభవమో. తాను చెప్పిన అమ్మాయి యీ అమ్మాయే! ఇప్పుడు "ఊఁఫ్" అంటూ మూడు గొంతుకలు కూశాయి. ఆ అమ్మాయి రెండుచేతుల్నీ వెనకే కొరికేసుకుంది కనుక, ఇంక కొరకడానికేం లేక శిలాప్రతిమలా నించుంది. మొదటినుంచి యీ సందర్భాలన్నీ అర్థంకాని రాణి వాళ్ళందరి ముఖాలకేసి వెర్రిగా చూస్తూవుండిపోయింది. ★





నాగసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.
పి. సి. ఎ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిడేపి–నెల్లూరు జిల్లా.